


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నల్లగొండ fb.com/vaartha

Published from Nalgonda, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Tadepalligudem, Srikakulam

19-12-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 321 పేజీలు: 8+16 వెల: 6.50








## తెలంగాణ

# భూభారతి

(భూమిపై హక్కుల రికార్డు) చట్టం, 2024

TELANGANA RISING



## కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం - రైతులకు చుట్టం

**తప్పుల తడకగా మారి, రైతుల ఉసురు తీసిన ధరణి వ్యవస్థ పూర్తి ప్రక్షాళన**

### భూధార్
- ప్రతి మనిషికి ఆధార్ లాగా, ప్రతి భూకమతానికి ప్రత్యేక సంఖ్యతో కూడిన భూధార్

### గ్రామ స్థాయిలోనే రెవెన్యూ సేవలు
- గ్రామానికో రెవెన్యూ అధికారితో అందుబాటులోకి రెవెన్యూ సేవలు

### చట్టబద్ధ హక్కుల నమోదు
- 38-E, XIII-B వంటి వివిధ చట్టబద్ధమైన పద్ధతుల ద్వారా పొందిన యాజమాన్య హక్కుల నమోదు

### భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం
- జిల్లా స్థాయిలో రెండంచెల అప్పీలు వ్యవస్థ, ప్రత్యేక భూ పరిపాలన ట్రిబ్యునల్లు
- పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం

### సాదాబైనామాల క్రమబద్ధీకరణ
- ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని, పెండింగులో ఉన్న సాదాబైనామాల క్రమబద్ధీకరణ

### పకడ్బందీగా మ్యుటేషన్
- సరైన విచారణతో రిజిస్ట్రేషన్ జరిగిన వెంటనే మ్యుటేషన్, అప్పీలుకు అవకాశం
- వివాదాలు, డబుల్ రిజిస్ట్రేషన్లు లేకుండా మ్యుటేషన్‌తో పాటుగా మ్యాప్

### భూ రికార్డుల సవరణ
- డిజిటల్ ల్యాండ్ రికార్డుల సవరణ, పార్ట్-బి కేసులపై నిర్ణయానికి అవకాశం

### భూ హక్కుల కల్పన
- గ్రామ కంఠం, ఆబాదీలకు కూడా హక్కుల రికార్డు



**ప్రగతి పథం.. సకల జనహితం.. మన ప్రజా ప్రభుత్వం.**

ప్రచురించిన వారు: రెవెన్యూ శాఖ, తెలంగాణ ప్రభుత్వం.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

నల్లగొండ fb.com/vaartha

Published from Nalgonda, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Tadepalligudem, Srikakulam

19-12-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 321 పేజీలు: 8+16 వెల: 6.50

మహిళా వర్సిటీ సహా 3 బిల్లులకు ఆమోదం 2
అమిత్‌షా రాజీనామాకు కాంగ్రెస్ ఎంపీల డిమాండ్ 5

# ధరణి రద్దు.. ఇక భూభారతి



## భూ యజమానుల ప్రతి ఎకరాకు భద్రత

### 'భూదార్ కార్డు' రూపంలో ఇక హక్కుల రికార్డులు

### డ్రోన్ సాంకేతిక మ్యాపింగ్‌తో క్రమబద్ధీకరణ

### 2014కు ముందు పాస్‌బుక్‌లున్న వారి భూములు యధాతథం

### అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్,డిసెంబరు 18,ప్రభాతవార్త:** భారతదేశంలోని నివాసితులందరు పొందే పన్నెండు అంకెల విశిష్ఠ గుర్తింపు కార్డు రీతిలో భూమికి ప్రత్యేక గుర్తింపు సంఖ్యను ఇచ్చి భూమి హక్కుల రికార్డును వివరించే ఎలక్ట్రానిక్ దస్తావేజును ప్రతి భూయజమానికి అందిస్తామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం తెలంగాణ భూ భారతి -2024 బిల్లును రెవెన్యూ మంత్రి అసెంబ్లీ ఆమోదం కోసం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న భూ సమస్యల పరిష్కృతం కోసం ఈ బిల్లును తీసుకువచ్చామని తెలిపారు. బిల్లును ప్రవేశపెడుతూ, ఈరోజు చరిత్రాత్మక, రాష్ట్ర ప్రగతికి బాటలు వేసే రోజన్నారు.వేల పుస్తకాలు చదివిన మేధావి తెచ్చిన 2020 ఆర్వోఆర్ చట్టంతో లక్షల సమస్యలు వచ్చాయన్నారు. నాలుగు గోడల మధ్యన కూర్చొని ధరణి పోర్టల్ తెచ్చారని దీనివల్ల లక్షలాది మంది భూములు గల్లంతైనాయని ఆవేదన చెందారు. దొరల గడిల్లో కూర్చుని ఇద్దరు వ్యక్తులు తయారుచేసిన ధరణి, ఆర్‌వోఆర్ చట్టాన్ని ప్రక్షాళన చేశామని మంత్రి తెలిపారు. భూమి పేదరికాన్ని దూరం చేసి ఆత్మగౌరవంతో జీవించేలా చేస్తుందని, గ్రామాల్లో భూమి ప్రధాన జీవనాధారం అని మంత్రి పేర్కొన్నారు.భూభారతితో తెలంగాణలోని ప్రతి ఎకరాకు భద్రత కల్పిస్తామని ధీమాను వ్యక్తంచేశారు. కష్టజీవులను కంటికి రెప్పలా చూసుకునే బాధ్యత ప్రభుత్వాలదని వివరించారు. 1971 లో తెచ్చిన ఆర్‌వోఆర్ చట్టం 49 ఏళ్లపాటు మనుగడలో ఉందని చెప్పారు.10965 రెవెన్యూ గ్రామాలలో గతంలో ప్రతి గ్రామంలో జమాబందీ జరిగేది. గతంలో 23 వేల మంది వీఆర్‌వోలు విఆర్‌ఏలు ఉండేవారు. ఒక్క కలం పోటుతో వీఆర్‌వో వ్యవస్థను రూపుమాపారు. గత ప్రభుత్వ హయాంలో రెవెన్యూ వ్యవస్థను కుప్పకూల్చారు. ఏటా జమాబందీ చేపట్టే అంశాన్ని కొత్త చట్టంలో పొందుపరిచాం. ల్యాండ్ ట్రైబ్యునల్ పునర్నిర్మాణంపై కొత్త చట్టంలో ఉంది. సీసీఎల్ఏ ద్వారా ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణపై చట్టంలో ఉంది. కాంగ్రెస్ అంటేనే ప్రజలకు భద్రత, భరోసా అని అన్నారు. ఇందిరమ్మను ఇప్పటికీ ప్రజలు గుండెల్లో పెట్టుకుని చూస్తున్నారని తెలిపారు. ధరణి పోర్టల్ పాత సమస్యలు పరిష్కరించకపోగా కొత్త సమస్యలు తలెత్తేలా చేసిందని ఆరోపించారు. కేసముద్రం మండలం నారాయణపురం గ్రామానికి చెందిన దరావత్ రవి అనే బీఆర్ఎస్ ఎంపీటీసీ తన వద్దకు వచ్చారని ఆ గ్రామంలో సర్వే నంబర్ 149,150,154,156,168లో ఉన్న1398 ఎకారల భూమి ధరణి వచ్చాక అటవీ భూమిగా మార్చారని చెప్పారన్నారు. వారి స్థానిక ప్రజాప్రతినిదులకే ధరణి న్యాయం >>2




బుధవారం హైదరాబాద్‌లో ఛలో రాజ్‌భవన్‌కు ర్యాలీగా వెళ్తున్న సిఎం రేవంత్, డిసిఎం భట్టి, మంత్రులు పొంగులేటి, పొన్నం, దామోదర, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ తదితరులు

# అదానీపై జెపిసి వేయండి

### లేదంటే రాష్ట్రపతి భవన్ వద్ద ధర్నా..బిజెపికి లొంగిపోయిన బిఆర్ఎస్

### కాంగ్రెస్ 'చలో రాజ్‌భవన్'లో రోడ్డుపై బైఠాయించి సిఎం రేవంత్ నిరసన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబరు18:** ప్రధాని మోదీ, బీజేపీపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. భారత్‌కు చెందిన వ్యాపార వ్యవస్థలు అవినీతిలో కూరుకుపోయాయని, వ్యాపారాలు చేయాలంటే లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ 75 ఏళ్లుగా దేశ ప్రతిష్టను పెంపొందించిందని చెప్పారు. అదానీ,ప్రధాని కలిసి దేశం పరువు తీశారని ఆరోపించారు. ప్రపంచ దేశాల ముందు భారత్ పరువును తాకట్టు పెట్టారని >>2

## శాసనసభ వద్ద బ్రీత్

# అనలైజర్ టెస్ట్‌లు పెట్టాలి

### హరీష్‌రావు వ్యాఖ్యలతో సభలో రచ్చ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు18:** కరీంనగర్-కామారెడ్డి-ఎల్లారెడ్డి రహదారి జాతీయ రహదారిగా మార్పు అంశంపై బుధవారం ప్రశ్నోత్తరాల సమయంలో జరిగిన చర్చల సందర్భంగా ఆరోపణలు,ప్రత్యాఆరోపణలతో కాసేపు అసెంబ్లీ దద్దరిల్లింది. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ హరీశ్‌రావుకు దబాయించడం తప్ప పని చేయడం తెలియదు. నేను మాట్లాడుతుండగా ఎంత రిక్వెస్ట్ చేసినా కూర్చోవడం లేదు, ఆయనకు కూలిపోయే కాళేశ్వరం కట్టి కమిషన్ తీసుకోవడం మాత్రమే తెలుసు, మామ చాటు అల్లుడిగా రూ. పదివేల కోట్లు దోచుకున్న దొంగ హరీష్ రావు అని.. ఆ అవినీతిని మేము నిరూపిసామని అన్నారు. రోడ్లు వేయడం బిఆర్ఎస్ నేతలకు చేతకాదు, కూలిపోయే ప్రాజెక్టులు కట్టారు. లక్ష కోట్ల విలువ చేసే ఓఆర్ఆర్ అమ్ముకున్నారు. ఏడేళ్లు అయినా ఉప్పల్‌లో ఉన్న ఫ్లై ఓవర్ పూర్తి చేయలేదు. మాజీ సిఎం కెసిఆర్ కోసం మాత్రం నాలుగు లైన్ల రోడ్లు ఫామ్ హౌస్ వరకు వేసుకున్నారు.వచ్చే మార్చి నాటికి రీజనల్ రింగ్ రోడ్డు భూసేకరణ పూర్తి చేసి >>2





# 31 మందితో జెపిసి

### బిజెపి నుంచి అనురాగ్ సింగ్ ఠాకూర్, కాంగ్రెస్‌నుంచి ప్రియాంక

**న్యూఢిల్లీ, డిసెంబరు 18:** కేంద్ర ప్రభుత్వంప్రతిపాదించిన వన్‌నేషన్ వన్ ఎలక్షన్ కోసం ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లును అధ్యయనం చేసేందుకు జాయింట్‌పార్లమెంటరీ కమిటీని స్పీకర్ ఏర్పాటుచేసారు. వివిధ రాజకీయ పార్టీలనుంచి పలువురుసీనియర్ సభ్యులతో పాటు కొత్తగా ఎన్నికైనవారిని >>2

# 'ఫార్ములా'పై విచారణ షురూ

### అసెంబ్లీ ముగియగానే కెటిఆర్‌కు ఎసిబి నోటీసులు

### నాటి ఘటనలపై హెచ్‌ఎండిఎలో వివరాల సేకరణ

**హైదరాబాద్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ హయాంలో 2023 ఫిబ్రవరి నెలలో హైదరాబాద్‌లో జరిగిన ఫార్ములా ఈ కార్ రేస్‌లో 55 కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులు దుర్వినియోగానికి సంబంధించి ఎసిబి విచారణ మొదలయ్యింది. ఈ ఉదంతంలో కెటిఆర్ పాత్ర వుందని, ఆయనతో పాటు సీనియర్ ఐఎఎస్ అధికారి అర్వింద్ కుమార్‌ను కూడా విచారించేందుకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వం గవర్నర్ జిష్ణు దేవ్ శర్మకు లేఖ రాయడం గవర్నర్ దీనికి ఆమోదం తెలపడం తెలిసిందే. ఇదే విషయమై సోమవారం జరిగిన కేబినెట్ సమావేశంలో చర్చించి ఫార్ములా ఈ కార్ రేస్ పై కేసు నమోదుకుగానూ ఎసిబికి లేఖ రాయాలని చీఫ్ సెక్రటరీ శాంతి కు మారిని ప్రభుత్వం కోరగా ఆమె మంగళవారం ఎసిబికి దీనిపై లేఖ రాయడం విదితమే. ఫార్ములా ఈ కార్ రేస్ పై చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి నుంచి లేఖ అందిన వెంటనే ఎసిబి అధికారులు బుధవారం కేసు నమోదు చేశారు. ఫార్ములా ఈ కార్ రేస్ గురించి పరిశీలిస్తే 2022 అక్టోబర్‌లో హైదరాబాద్‌లో ఫార్ములా వన్ కార్ రేస్‌లో భాగంగా మొదటగా ఫార్ములా ఈ కార్ రేస్‌ను నిర్వహించేందుకు నాటి బిఆర్ఎస్ సర్కారు నిర్ణయిం చింది. ఇందుకుగానూ ఫియో ఎస్ నెక్స్ట్‌జెన్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థతో సర్కారు ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా >>2

దమ్ముంటే అసెంబ్లీలో చర్చ పెట్టండి 2
సిఎం రేవంత్‌కు కెటిఆర్ లేఖ

## మాల్యా, మోడీలకు చెందిన

# 22,280 కోట్లు జప్తు







### పార్లమెంటులో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, డిసెంబరు 18:** బ్యాంకుల్లో రుణాలు ఎగవేసి విదేశాల్లో తలదాచుకున్న ఉద్దేశ్యపూర్వక నిందితులు విజయ్‌మాల్యా, నీరవ్‌మోడీలకు సంబంధించిన ఆస్తులను జప్తుచేసి 22,280 కోట్లు రికవరీచేసామని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌పార్లమెంటులో స్పష్టం చేసారు.వీరిద్దరే కాకుండా మెహుల్‌చోక్సీ నుంచి కూడా కొంతమేరరికవరీలు చేసినట్లు వివరించారు. అనుబంధ డిమాండ్ల మొదటి బ్యాచ్‌పై లోక్‌సభలో జరిగిన చర్చకు నిర్మలా సీతారామన్ సమాధానం ఇస్తూ పారిపోయిన విజయ్‌మాల్యాకు చెందిన 14,131.6 కోట్లత ఆస్తులను ప్రభుత్వరంగ బ్యాంకులకు తిరిగి ఇచ్చామన్నారు. ఇక నీరవ్‌మోడీకేసులో ప్రభుత్వం 1052.58 కోట్ల విలువైనాస్తులను బ్యాంకులు, ప్రైవేటు బ్యాంకులకు జమచేసామని లోక్‌సభలో కేంద్ర మంత్రి వీరిలోమాల్యా ఆస్తులు విక్రయించడం ద్వారా ప్రభుత్వానికి 14వేల కోట్ల రూపా యలు రికవరీ అయిందని, ఈడీ అధికారులు మొత్తం 22,280 కోట్ల విలువైన ఆస్తులను బాధితు లు లేదా నిజమైన హక్కుదా రులకు తిరిగి ఇచ్చిందని, ఆర్థిక నేరగాళ్లపై ఉక్కుపాదం మోపు తామని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వివరించారు. 2024-25 సంవత్సరానికి గ్రాంట్లకోసం వచ్చిన తెలిపారు. మెహూల్‌చోక్సీ కేసులో 2565.90 కోట్ల విలువైన ఆస్తులను సీజ్‌చేసామని వాటిని వేలం వేస్తామన్నారు. ఎన్ఎస్ఇఎల్‌కేసులో రూ.17.47 కోట్ల విలువైన ఆస్తులు మోసానికి గురైన నిజమైన పెట్టుబడిదారులకు తిరిగి జమచేసామన్నారు. పిఎంఎల్ఏ కేసులో కీలకమైన కేసుల్లో ఇప్పటివరకూ 22,280 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ విజయవంతంగా రికవరీచేసిందని, వారు దేశం వీడి వెళ్లిపోయినా ఎవ్వరినీ విడిచిపెట్టలేదన్నారు. ఆర్థికనేరాలకు పాల్పడిన ఎవరినీ ప్రభుత్వం ఉపేక్షించడంలేదని తెలుసుకోవాలని పేర్కొన్నారు. బ్యాంకులకు వెళ్లాల్సిన సొమ్ములు తిరిగి వచ్చేలా చూస్తామన్నారు. ఇక విదేశాల్లో దాచిన నల్లధనంపై కొందరుఎంపిలు వేసినప్రశ్నలకు ఆర్థికమంత్రి సీతారామన్ స్పందించారు. 2015 నాటి నల్లధనం చట్టం చాలామంది పన్ను చెల్లింపుదారులపైతీవ్రస్థాయి ప్రభావంచూపిందన్నారు. 2021-22లో 60,467 మంది పన్నుచెల్లింపుదారులు ఉండగా 2024-25 నాటికి రెండులక్షలకు పెరిగిందని అన్నారు.

# 'తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారు?'

**హైదరాబాద్, డిసెంబరు 18,ప్రభాతవార్త:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మించాలనే నిర్ణయం ముఖ్యమంత్రి,ఆయన మంత్రి మండలి సమావేశంలో నిర్ణయం తీసుకొన్నారని తుమ్మడిహట్టినుంచి మేడిగడ్డకు అందుకే స్థలమార్పిడి జరిగిందని ఇరిగేషన్ రిటైర్డు సెక్రటరీ శైలేంద్రజోషి తెలిపారు. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ కుంగుబాటు అవినీతిపై విచారణ జరుపుతున్న జస్టిస్ పిసిఘోష్ విచారణ కమిటి ముందు మాజీ సిఎస్ ఎస్ కె జోషి, మాజీ రజత్‌కమార్ బుధవారం హాజరైనారు. తుమ్మడిహట్టి వద్ద నీటి లభ్యత తక్కువగా ఉంటుందని సిడబ్ల్యుసి కూడా తెలిపిందని ఆయన వివరించారు.ఈ విషయంలో క్యాబినెట్ సబ్‌కమిటికూడా వేయలేదని పిసిఘోష్ ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. ఇందులో మంత్రుల అభిప్రాయం తీసుకొన్నారా లేక సిఎం నిర్ణయం ఫైనల్ అయిందా అని అడుగగా ముఖ్యమంత్రి నిర్ణయం మంత్రి మండలి సమిష్టిబాధ్యత అని ఆయన పిసిఘోష్‌కు వివరించారు.హైపవర్ కమిటి గురించి తనకు తెలియదని మహారాష్ట్రవైపు ముంపు ఎక్కువగా ఉండటం వల్ల తుమ్మడిహట్టి నుంచి మేడిగడ్డకు స్థలమార్పిడిజరిగితందని ఆయన తెలిపారు. కాళేశ్వరం 28ప్యాకేజిలు, 8లింకులు ఉన్నాయికానీ వాటి ఏ ఒక్కదానికి అప్రూవల్ లేవని కానీ ఆయా ప్యాకేజిలకు 200అనుమతులు ఇచ్చి ఉంటారనిఅన్నారు. ప్రాజెక్టుకు ఏలాంటి సప్లమెంటరీ బడ్జెట్‌లేదని నేరుగా వార్షిక బడ్జెట్‌లోనే పెట్టామని తెలిపారు. బ్యారేజి నిర్మాణంలో అవసరాన్ని బట్టి కాంట్రాక్టు సంస్థలు వేరే సంస్థల సాయం తీసుకోవచ్చని ఆయన తెలిపారు.





## ప్రారంభోత్సవానికి ముస్తాబైన

# చర్లపల్లి రైల్వే టెర్మినల్

### 28న ప్రారంభించనున్న రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్?

**హైదరాబాద్ (తార్నాక), డిసెంబర్ 18 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో మరో కొత్త రైల్వే టెర్మినల్ అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు దక్షిణ మధ్యరైల్వే సిద్ధమైంది.ఈ కొత్త టెర్మినల్ ఓపెన్ అయ్యాక హైదరాబాద్, సికింద్రాబాద్, కాచిగూడ రైల్వే స్టేషన్లలో రద్దీ తగ్గే అవకాశం ఉంటుంది. సుమారు రూ.430 కోట్లతో ఎయిర్ పోర్టును తలదన్నేలా అత్యంత ఆధునిక సదుపాయాలతో నగర శివారులోని చర్లపల్లిలో కొత్త రైల్వే టెర్మినల్‌ను కేంద్ర ప్రభుత్వం నిర్మించింది. చర్లపల్లి రైల్వే స్టేషన్ కొత్త శాటిలైట్ టెర్మినల్ త్వరలో ప్రారంభం కానుంది. ఈ నెల 28న కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రారంభించనున్నట్లు తెలిసింది. ఈ స్టేషన్ తెలంగాణలో నాలుగో అతిపెద్ద రైల్వే స్టేషన్‌గా అవతరించబోతోంది. అత్యాధునిక హంగులు, సకల వసతులు ఇందులో ఉన్నాయి. రూ.428 కోట్లతో నిర్మించిన ఈ టెర్మినల్‌తో పలు రైళ్ల రాకపోకల్లో మార్పులు రానున్నాయి. ఈ స్టేషన్ మీదుగా ఇప్పటికే నడుస్తున్న రైళ్లకు తోడు మరో 25 జతల రైళ్లు రాకపోకలు సాగించనున్నాయి.

అత్యాధునిక హంగులు, సకల వసతులు నూతన రైల్వేస్టేషన్లో ఇప్పటికే ఉన్న 5 ప్లాట్‌ఫాంకు అదనంగా 4 కొత్త ప్లాట్‌ఫాంలతో కలుపుకుని మొత్తం 9 ప్లాట్ ఫాంలు అందుబాటులోకి రానున్నాయి. ఎయిర్‌పోర్టును మైమరిపించేలా అద్భుతంగా నిర్మించిన ఈ చర్లపల్లి రైల్వే టెర్మినల్లో వృద్ధులు, దివ్యాంగులతో పాటు లగేజితో ఉండే ప్రయాణికులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ప్లాట్‌ఫాంకు చేరుకునేందుకు ఆధునికమైన 9 లిఫ్టులు, 5 ఎస్కలేటర్లు నిర్మించారు. వీటికి తోడు రెండు ఫుటోవర్ బ్రిడ్జిలు నిర్మించారు. పురుషులు, మహిళా ప్రయాణీకులకు వేర్వేరు వెయిటింగ్ హాళ్లు, హైక్లాస్ ఏసీ వెయిటింగ్ హాళ్లతో పాటు వీఐపీల కోసం గ్రౌండ్ ఫ్లోర్‌లో ఎగ్జిక్యూటివ్ లాంజ్, 6 బుకింగ్ కౌంటర్లు ఉన్నాయి. కొత్త డిజైన్లో ప్రయాణీకుల రాకపోకల కోసం విశాలమైన స్థలం. ముందువైపు ప్రకాశవంతమైన లైటింగ్, ఉచిత వైఫై సదుపాయం కూడా కల్పించనున్నారు. త్వరలో ప్రారంభం కానున్న చర్లపల్లి రైల్వే టెర్మినల్ నుంచి సుమారు 30 జతల రైళ్లు రాకపోకలు జరుగనున్నాయి. చర్లపల్లి రైల్వే స్టేషన్ ప్రారంభానికి సిద్ధమైన నేపథ్యంలో రైల్వే బోర్డు పలు అనుమతులు ఇచ్చింది. చర్లపల్లి స్టేషన్ నుంచి 6 ఎక్స్ ప్రెస్ రైళ్లను నడిపేందుకు అనుమతి వచ్చింది. మరో 12 రైళ్లు ఈ స్టేషన్లో ఆపేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు దీన్ని ప్రారంభించిన తర్వాత ఇక్కడి నుంచి రైళ్లను నడిపేందుకు రైల్వే అధికారులు సిద్ధమవుతున్నారు.

# కన్న కొడుకే కాలయముడు

### మద్యానికి బానిసై తల్లిని మట్టు పెట్టాడు

### నిందితుడి అరెస్టు.. రిమాండ్

**క్రైమ్ ఖమ్మం డిసెంబర్ 18 ప్రభాతవార్త:** నవ మాసాలు మోసి కనీ పెంచి పెద్ద చేసింది ప్రయోజకుడు అవుతాడు అనుకున్నా తల్లికి కాలయముడయ్యాడు, మానవత్వాన్ని మరిచాడు మూర్ఖుడిగా ప్రవర్తించాడు, తరచూ ఇంట్లో గొడవలు పడుతున్నాడు, ఇది పద్ధతి కాదని తల్లి మందలించింది, దీంతో తాగిన మైకంలో ఉగ్రరూపాన్ని ప్రదర్శించాడు, జులాయిగా తిరుగుతున్న కుమారుని తల్లిదండ్రులు ప్రవర్తన మార్చుకొని ఏదైనా పని చేసుకొని జీవించమని నచ్చచెప్పారు,

ఇది మనసులో పెట్టుకున్న చిన్న కుమారుడు తల్లిని ఎలాగైనా హతమార్చాలని నిర్ణయించుకున్నాడు, చివరకు తను అనుకున్నది సాధించి పథకం ప్రకారం తల్లి గొంతునులిమి హత్య చేసి పరారయ్యాడు ఖమ్మం జిల్లా కానాపురం హవేలి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖానా పురములో నివసిస్తున్న కొప్పెర లక్ష్మీనారాయణ వాణి దంపతులకు ఇరువురు కుమారులు కలరు, స్థిరాస్తి వ్యాపారి లక్ష్మీనారాయణ పెద్ద కుమారుడు త్రినాథ్ ప్రైవేట్ ఉద్యోగం చేసుకుంటూ సొంత కాళ్లపై నిలదొక్కున్నాడు, చిన్న కుమారుడు గోపీనాథ్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో తల్లితో గొడవపడ్డాడు. పక్కింటి వాళ్లు పొయ్యి మీద ఉన్న పాలు వాసన రావడంతో ఓ మహిళ ఇంట్లోకి వెళ్లి గ్యాస్ పొయ్యినుబంద్ చేసింది. ఆ పక్కనే మంచం మీద శ్రీవాణి విగతజీవిగా పడిపోయి ఉంది. చుట్టుపక్కల వారు భర్త లక్ష్మీనారాయణకు సమాచారం ఇచ్చిన వెంటనే ఇంటికి చేరుకొని పరిస్థితిని పరిశీలించాడు. హుటా హుటేనా మంచం మీద నుంచి భార్యను ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు, మృతురాలి మెడలో గొలుసు చెవి దిద్దులు ఆభరణాలు సైతం మాయమయ్యాయి, సంఘటన స్థలాన్ని పోలీసులు పోలీసులు జాగిలాలతో కూపీ లాగడంతో ఆధారాలు లభించాయి, భర్త లక్ష్మీనారాయణ ఫిర్యాదు మేరకు శవ పంచనామా నిర్వహించి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రులో పోస్టుమార్టం చేస్తున్న క్రమంలో చిన్న కుమారుడు గోపీనాథ్ అక్కడ ప్రత్యక్షమయ్యాడు,

దీంతో ఒకసారి గా కట్టలు తెలుసుకొని కుటుంబ సభ్యులు ఆగ్ర వ్యక్తం చేశారు అక్కడ ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి, ఈ నేపథ్యంలో పోలీసులు అక్కడికక్కడే అదుపులో తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు బుధవారం నిందితున్ని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు న్యాయస్థానం తరలించినట్లు కానాపురం పోలీసులు తెలిపారు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ భాను ప్రకాష్ కేసు నమోదు చేసి చేస్తున్నారు.

# ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌ల కోసం 3,480 దరఖాస్తులు

## డిసెంబర్‌లోగా 1310 మందిని ఎంపిక చేస్తాం: సీతక్క

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద్ వ్యాఖ్యల దుమారం

## ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లపై అసెంబ్లీలో రగడ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబరు18:** శీతాకాల అసెంబ్లీ సమావేశాలు నాలుగో రోజు బుధవారం ప్రశ్నోత్తర సమయంలో చర్చ వాడీవేడిగా సాగింది. ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌ల విషయంలో బిఆర్ఎస్ సభ్యులకు,మంత్రుల మధ్య మాటల యుద్ధం జరిగింది. దీంతో ఒక్కసారిగా సభ వేడెక్కింది. ఉదయ సభ ప్రారంభమైన వెంటనే స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రశ్నోత్తరాలను చేపట్టారు. 'విద్యార్థులకు విదేశీ విద్యా ఉపకార వేతనాలు' అనే అంశంపై బిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద్ ప్రశ్నలు లేవనెత్తారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ రూ.4,500 కోట్ల స్కాలర్‌షిప్‌లు గత బిఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని, బిఆర్ఎస్ పాలనలో చేసిన పాపానికి తమను నిందిస్తే ఎలా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పెట్టిన పెండింగ్ బిల్లులు తమ ప్రభుత్వం చెల్లిస్తూ వస్తోందని గుర్తు చేశారు. రూ.140.74 కోట్ల ఓవర్సీస్ స్కాలర్‌షిప్స్ తమ ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. ఇంకా 104 కోట్లు చెల్లించాల్సి ఉందని, ఓవర్సీస్ స్కాలర్‌షిప్స్ కోసం 3,480 దరఖాస్తులు వచ్చాయని, ఇందులో 1310 మంది విద్యార్థులను ఎంపిక చేయాల్సి ఉందని తెలిపారు. డిసెంబర్‌లోగా ఎంపిక ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. కాగా, ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌ల విషయంలో వివేకానంద్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పెండింగ్‌లో పెట్టారని, లంచం లేకుండా బిల్లులు క్లియర్ చేయడం లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. స్కాలర్‌షిప్‌లు అందకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఓవర్సీస్ స్కాలర్‌షిప్స్ ఆపుతున్నారా అని ప్రశ్నించారు. తక్షణమే విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలని కోరారు. బిల్లులు క్లియర్ చేయడానికి పర్సంటేజీ తీసుకుంటున్నారని ఆరోపించారు. అసెంబ్లీ వర్గంలో సీనియర్ ఎమ్మెల్యే వివేకానంద చేసిన వ్యాఖ్యలు సరికావని అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయన 2014లోనే అసెంబ్లీకి వచ్చారని ఇంకా అవగాహన లేకుండా,ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. వివేకానంద తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని సూచించారు. ఇష్టారాజ్యంగా అడ్డగోలుగా ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం తగదని మండిపడ్డారు. ఇక్కడ కూర్చున్నప్పుడు ఒక వేషం, అక్కడ కూర్చున్నప్పుడు మరొక వేషం వేస్తున్నారని అన్నారు. ఓవర్సీస్ స్కాలర్‌షిప్స్ తాము ఆపలేదని,అది ప్రాసెస్‌లో ఉందని మంత్రి తెలిపారు. అది తెలుసుకోకుండా ప్రభుత్వంపై నిందలు మోపడం సరికాదన్నారు. సభలో అడ్డగోలుగా మాట్లాడొద్దంటూ హితవు చెప్పారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జోక్యం చేసుకుని రాష్ట్రాన్ని బిఆర్ఎస్ హయాంలో విధ్వంసం చేశారని విమర్శించారు. దళితబంధు,ఈ రేస్, మిషన్ కాకతీయ అన్నింట్లో కమిషన్లు





దండుకున్నారని ఆరోపించారు. ప్రతి దాంట్లో కమిసన్లకు అలవాటు పడ్డారని వ్యాఖ్యలు చేశారు. వారు చేసినట్లే తాము చేస్తున్నామని అనుకుంటున్నారని,తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని,బిఆర్ఎస్ విధానాలు ప్రజలు తిరస్కరిస్తున్నారని అన్నారు. వివేకానంద్ వ్యాఖ్యలపై మంత్రి సీతక్క కౌంటర్ ఇస్తూ బిఆర్ఎస్ పాలనలోనే మహబూబ్‌నగర్‌లో లావణ్య అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకుందని గుర్తు చేశారు. మరోవైపు బిఆర్ఎస్ సభ్యులపై స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సీరియస్ అయ్యారు. కొత్త సభ్యులకు మీరేం నేర్పిస్తున్నారని ప్రశ్నించారు. అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే వివేకానంద్ చేసిన వ్యాఖ్యలు రికార్డుల నుంచి తొలగిస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు కోరిక మేరకు ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడిన మాటలను కూడా రికార్డుల నుంచి తొలగించామని స్పీకర్ ప్రసాద్ తెలిపారు. కాగా, ఇతర ఎమ్మెల్యేలు మర్రి రాజేశఖర్‌రెడ్డి,అనిల్ జాదవ్, బలాల కూడా ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌ల చర్చలో పాల్గొన్నారు.



బుధవారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి (ఇన్‌సెట్‌లో నిందితుడు భానుచందర్)

## మనీహంటింగ్ కేసులో యూట్యూబర్ రిమాండ్

**ఘట్‌కేసర్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** ఓఆర్ఆర్‌పై మనీహంటింగ్‌కు పాల్పడిన యూట్యూబర్‌ను అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు, మల్కాజ్‌గిరి ఏసీపీ ఎస్.చక్రపాణి తెలిపారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మనీహంటింగ్ కేసు వివరాలను తెలియజేశారు.హైదరాబాద్ బాలానగర్‌కు చెందిన యూట్యూబర్ రాయలపురం భానుచందర్ (29) ఓఆర్ఆర్‌పై ఈనెల 12న మనీహంటింగ్ చేసి చట్టాన్ని ఉల్లంఘించినట్లు తెలిపారు. ఓఆర్ఆర్‌పై ఘట్‌కేసర్ ఎగ్జిట్-9 సమీపంలో వెళ్లే వాహనాలపై రూ.20వేలు వేసి ఎవరైనా తీసుకోవాలంటూ వీడియో చేసి సోషల్‌మీడియాలో పోస్ట్ చేశారని తెలిపారు. ఈమేరకు ఓఆర్ఆర్ ఓఆర్ఆర్ పెట్రోలింగ్ ఇంచార్జ్ బండారు శ్రీరాములు ఇచ్చిన ఫిర్యాదుతో విచారణ జరిపి కేసు నమోదు చేశామని తెలిపారు. కేసు దర్యాప్తు చేసి నిందితుడు భానుచందర్ (వంద)ను అరెస్ట్ చేసి అతని వద్ద ఐ-ఫోన్ 13 ప్రో మొబైల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. బిఎన్ఎస్ ప్రకారం 292, 125, 318(4), 179సెక్షన్ 8బి జాతీయ రహదారుల చట్టం-1956 కింద బుధవారం నిందితుడు బానుచందర్‌ను అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు ఏసీపీ తెలిపారు.ఈసమావేశంలో ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ పరశురాం, ఎస్.శేఖర్‌లు పాల్గొన్నారు. ఎస్ 292, 125 సెక్షన్ 8 కింద జాతీయరహదారి చట్టం-1956 ప్రకారం కేసు నమోదు చేసినట్లు సీపీ పరశురాం తెలిపారు.

**మోసపూరిత వీడియోలను నమ్మకండి:ఏసిపి:** సామాజిక మాధ్యమాలలో వచ్చే మోసపూరిత వీడియోలను ప్రజలు నమ్మకూడదని మల్కాజ్‌గిరి ఏసీపీ చక్రపాణి విజ్ఞప్తి చేశారు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్‌లలో కొందరు లైక్‌లు, వ్యూస్, షేర్ చేస్తే డబ్బులు వస్తాయని తప్పుడు వీడియోలు చేసి పోస్ట్ చేస్తున్నారని వాటి పట్ల స్పందించకూడదని తెలిపారు.

## ఆన్‌లైన్ బెట్టింగ్‌తో యువకుడు మృతి




మృతుడు శివలింగం (ఫైల్)

**ఇబ్రహీంపట్నం, డిసెంబరు 18, ప్రభాతవార్త :** ఆన్‌లైన్ లోన్ యాప్‌లు, బెట్టింగ్ యాప్‌లు ప్రాణాలు బలిగొంటున్నాయి. తాజాగా ఇబ్రహీంపట్నం మండలం తులేకలాన్ (పెద్దపల్లి) గ్రామానికి చెందిన ఓ యువకుడు అప్పులు చేసి ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లలో బెట్టింగ్ మొదలు పెట్టాడు. కానీ అందులో అతనికి చేదు అనుభవం ఎదురైంది.అప్పులు మితిమీరిపోయాయి. ఇక తాను చేసిన అప్పులుతీర్చేందుకు లోన్ యాప్ మార్గాన్ని ఎంచుకున్నాడు. దాని ద్వారా డబ్బులు తీసుకున్నాడు. లోన్ యాప్ నిర్వాహకులు ఆ డబ్బులు కట్టాలని వేధింపులు మొదలు పెట్టారు. ఆ డబ్బులు కట్టలేక మనస్తాపానికి గురై ఒంటిపై డీజిల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్తులు, ఇబ్రహీంపట్నం ఎస్ఐ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దతుండ్ల గ్రామానికి చెందిన చెన్నమోని శివలింగం (28) ఆదివారం రాత్రి సమ యంలో కుటుంబ సభ్యులందరు నిద్రలో ఉండటంచూసి ఒంటిపై డిజీల్ పోసు కొని నిప్పంటించుకున్నాడు. నిద్రలో ఉన్న కుటుంబ సభ్యులు వెంటనే తేరుకొని మంటలు ఆర్పారు. అప్పటికే మృతుని శరీరం 75శాతానికి పైగా కాలిపోయింది. కాగా వెంటనే నగరంలోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతిచెందాడు. మృతుని సోదరుని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి బెయిల్ మంజూరు

**కొడంగల్,డిసెంబరు18ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలంలోని లగచర్ల దాడి ఘటనలో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి బెయిల్ మంజూరైంది.రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన లగచర్లలో కలెక్టర్‌తో పాటు అధికారులపై జరిగిన దాడి ఘటనలో గత నెల 13న ఏ1 నిందితుడిగా చేరు ్చతూ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు.ఏ2గా సురేష్‌తో సహా మరో 24 మందిని కూడా అరెస్ట్ చేసి రిమాండ్‌కకు తరలించారు.కాగా ఈ కేసులో బుధవారం పట్నం నరేందర్‌రెడ్డికి నాంపల్లి కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరీ చేసింది.అదేవిధంగా సురేష్‌తో సహా మిగిలిన 24 మందికి కూడా కోర్టు బెయిల్ మంజూరీ చేసింది.పట్నం నరేందర్‌రెడ్డికి రూ.50వేల పూచీకత్తు విధించగా మిగిలిన వారికి రూ.20వేల పూచీకత్తు విధిస్తూ కోర్టు బెయిల్ మంజూరీ చేసింది.ప్రతి బుధవారం పోలీస్‌స్టేషన్‌లో హజరుకావాలని షరతు విధించినట్లు సమాచారం.

## ఆమ్ ఆద్మీ ఎంపి సంజయ్‌సింగ్‌పై గోవాసీఎం సతీమణి రూ.100 కోట్లకు పరువునష్టం దావా



**న్యూఢిల్లీ, డిసెంబరు 18:** ఆమ్ ఆద్మీపార్టీ ఎంపి సంజయ్‌సింగ్‌పై గోవా సీఎం ప్రమోద్ సావంత్ సతీమణి సులక్షణ సావంత్ రూ.100 కోట్ల మేర పరువు నష్టం దావా దాఖలుచేసారు. క్యాష్‌ఫర్ జాబ్ స్కాం జరుగుతోందని, ఈ కుం భకోణంలో గోవా సీఎం సతీమణి పేరు వినిపిస్తోందని, పారదర్శక విచారణ జరిపించాలని సంజయ్‌సింగ్ మీడియా సమావేశంలోప్రకటించారు. దీనిపై సులక్షణా సావంత్ గోవా కోర్టులో ఫిరానయదుచేసారు. ఈ పరువునష్టం దావా కేసుపై వచ్చేనెల 10వ తేదీలోపు వివరణ ఇవ్వాలని కోర్టు సంజయ్‌సింగ్‌ను ఆదేశించింది. ఉత్తరగోవాలోని బిచోలిమ్‌లోని సివిల్‌జడ్జి సీనియర్ డివిజన్ కోర్టులో ఈకేసు వేసారని బిజెపి ప్రతినిధి గిరిరాజ్ పాయ్ వెర్నేకర్ తెలిపారు. తాత్కాలిక సివిల్ జడ్జి ఈ పిటిషన్‌పై విచారణజరపిన అనంతరం నోటీసులు జారీచేసినట్లు వెర్నేకర్ వెల్లడించారు. ఆమ్ ఆద్మీపార్టీ ఎంపి సంజయ్‌సింగ్ ఢిల్లీ మీడియా సమావేశంలో సులక్షణ సావంత్‌పై ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఆరోపణలపై సులక్షణ ఆగ్రహం వ్యక్తంచేస్తూ కోర్టును ఆశ్రయిం చారు. తన పరువుకు భంగం కలిగేలా వ్యాఖ్యలుచేసిన సంజయ్‌సింగ్ తనకు రాతపూర్వకంగా క్షమాపణలు చెపాలని ఆదేశాలు జారీచేయాలని కోర్టును అభ్యర్థించారు. తనగురించి సంజయ్‌సింగ్‌చేసిన వ్యాఖ్యలు సోషల్‌మీడియానుంచి తొలగించేలా చర్యలు తీసుకోవాలని కూడా కోర్టును కోరారు.

## వైర్డ్ కమ్యునికేషన్ టెక్నాలజీ కోసం నాలుగు స్టార్టప్‌ల ఎంపిక

**హైదరాబాద్, డిసెంబరు 18 ప్రభాతవార్త:** ఇండియాలో తక్కువ ఖర్చుతో కూడుకున్న వైర్డు కమ్యూనికేషన్ టెక్నాలజీ, నెస్సుమ్ వైర్‌ని ప్రోత్సహించడానికి నాలుగు స్టార్టప్‌లను టి హబ్, పానాసోనిక్‌లు ఎంపిక చేశాయి. ఈ సందర్భంగా టిహబ్ సిఈఓ సుజిత్ జాగిర్దార్ మాట్లాడుతూ రియల్ వరల్డ్ ఛాలెంజస్‌ను పరిష్కరించడానికి స్టార్టప్‌లు, గ్లోబల్ కార్పొరేషన్‌లు కలిసి వచ్చినప్పుడు ఉద్భవించే అద్భుతమైన సినర్జీని పానాసోనిక్‌తో ఇన్నోవేషన్ ఛాలెంజ్ ప్రదర్శిస్తుందన్నారు. ఈ సహకారాన్ని సులభతరం చేయడానికి తాము గర్విస్తున్నామని అన్నారు. టిహబ్‌తో స్టార్టప్‌లకు వారి సామర్థ్యాన్ని అన్‌లాక్ చేయడానికి, ప్రభావవంతమైన పరిష్కారాలను రూపొందించడానికి సాధికారత కల్పిస్తాము. నెస్సమ్ టెక్నాలజీ యొక్క పరివర్తన సామర్థ్యాన్ని ప్రదర్శించినందుకు విజేతలకు అభినందనలు. ఈ భాగస్వామ్యం ఆవిష్కరణలను నడిపించడంలో, కమ్యూనికేషన్ టెక్నాలజీ భవిష్యత్తును రూపొందించడంలో స్టార్టప్‌ల పాత్రకు నిదర్శనం. ఈ పరిష్కారాలు పరిశ్రమను విప్లవాత్మకంగా మారుస్తాయని, ఇండియా, వెలుపల, స్కేలబుల్, స్థిరమైన పురోగతికి మార్గం సుగమం చేయాలని తాము ఎదురుచూస్తున్నామన్నారు. పానాసోనిక్ హోల్డింగ్స్‌లో బిజినెస్ డెవలప్‌మెంట్ ఆఫీస్ హెడ్ మిస్టర్ సైజో హిరోషి మాట్లాడుతూ పానాసోనిక్ మిషన్‌కు అనుగుణంగా తాము ఎల్లప్పుడూ తమ కస్టమర్‌లను ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఇన్నోవేషన్ ఛాలెంజ్ భారతీయ స్టార్టప్‌ల ప్రతిభను ఉపయోగించుకోవడానికి అవసరమైన వేదికను మాకు అందించిందన్నారు.

## అదానీ కోసం దేశప్రజల సొమ్ము దోచిపెడుతున్న మోడీ

### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలుసుకో! అమెరికానే అదానీని అరెస్టు చేయమంది

### డ్రంక్ అండ్‌డ్రైవ్ మిషన్లు పెట్టి కెసిఆర్‌ను ఆగం చేద్దామనకుంటున్నావా?: హరీష్

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్‌రెడ్డి



**హైదరబాద్, డిసెంబరు 18,ప్రభాతవార్త:** అదాని ఆనందం కోసం ప్రధాని నరేం ద్రమోడీ దేశ ప్రజల సొమ్ముదోచి పెడుతున్నారని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ తూర్పుజయప్రకాశ్‌రెడ్డి అలియాస్ జగ్గారెడ్డి విమర్శించారు. బుధవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ రాహుల్ గాంధీకి విజన్ ఉంది మోడీకి లేదని అన్నారు. అదానికి, మోడీకి హటావ్ దేశ్ కు బచావ్ ఇది రాహుల్ గాంధీ, సోనియాగాంధీ చెప్పే మాటలను కాంగ్రెస్ కార్యకర్తలుగా మేం ఆచరణలో పెట్టి వారిని అవినీతి సామ్రాజ్యాన్ని కూల్చడానికి ప్రజా పోరాటం చేస్తామని తెలిపారు. సోనియా గాంధీ,రాహుల్ గాంధీ నాయక త్వంలో మన్మోహన్ సింగ్ ప్రధాని గా ఉన్నప్పుడు ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టారని ఆయన చరిత్రను గుర్తుచేశారు. మోడీ ,అదాని వేరు వేరుకాదు ఇద్దరు ఒక్కటే. ఒకరు పొలిటికల్,ఇంకొకరు ఫైనాన్స్ అందుకే రాహుల్ గాంధీ పార్లమెంట్ లో గళం వినిపి స్తున్నాడు అని ఆయన అన్నారు. అమెరికానే ఆదానిని అరెస్టచేయాలని అంటున్నదని ఇంత పెద్ద సాక్ష్యం ఉన్నా దేశంలో అదానిపై ఈగవాలడంలేదు అని జగ్గారెడ్డి అన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అదాని పై ఆధారాలు ఏమైనా ఉంటే ఇవ్వండి అంటున్నాడు ఇంత కంటే గొప్ప సాక్ష్యం ఏముందని ఆయన ప్రశ్నించారు. కిషన్ రెడ్డికి సాక్ష్యాలు ఏమి కావాలి సెంట్రల్ మినిస్ట ర్‌గా చేస్తున్నాడా చీటింగ్ చేస్తున్నాడా అమెరికాలో మోసం చేశాడని ఆధానిపై చీటింగ్ కెసు పెట్టారు. కిషన్ రెడ్డికి ఇంకేమి ఆధారం కావాలిఅని అన్నారు. బీజేపీ ఆఫీస్‌లో స్క్రిప్ట్ ఉంటది కిషన్ రెడ్డి ఎక్కువ మాట్లాడితే ఆయన పోస్ట్ ఊడతది. కవిత మూడు నెలలు జైల్లో ఉండి కొంత మెంటల్‌గాడిస్టర్బ్‌గా ఉంది ఇంకా ఆమెకు రెస్ట్ అవసరం ఆమె ఇంకా జైల్లోఉన్న ఫీలింగ్‌లో ఉన్నది ఉన్నట్లు కొంత రిలీఫ్ అయ్యాక ప్రెస్‌నోట్ ఇస్తే బాగుంటది అని అన్నారు. ఏమయ్యా హరీష్ మీ మామ కెసిఆర్‌నుఆగంచేద్దామనుకుంటున్నావా? డ్రంక్ అండ్ డ్రైవ్ మిషన్ పెడితే కెసిఆర్ అసలేసభకు రాడు అని జగ్గారెడ్డి ఛలోక్తి విసిరారు. మా ముఖ్యమంత్రి ఎన్నైనా డ్రంక్ అండ్ డ్రైవ్ మిషన్లు పెడుతాడు కానీ కెసిఆర్ సభకు రావాల్సిన అవసరం ఉంది. కెసిఆర్ సభకు రావాలని మా ముఖ్యమంత్రి మొత్తుకుంటుండు అని అన్నారు.

## చలన చిత్ర అభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా దిల్ రాజు బాధ్యతల స్వీకరణ

### సినీపరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వ తోడ్పాటు

### మద్రాస్ నుంచి తెలంగాణకు చిత్రపరిశ్రమను తరలించింది కాంగ్రెస్

### సినిమాటోగ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



దిల్‌రాజును అభినందిస్తున్న మంత్రి కోమటి రెడ్డి

**హైదరాబాద్,డిసెంబరు 18,ప్రభాతవార్త:** సినిపరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వ తోడ్పాటు ఉంటుందని ఆర్‌అండ్‌బి, సినిమాటోగ్రఫి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి హామి ఇచ్చారు. రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా దిల్ రాజు బుధవారం పదవీ భాద్యతలు స్వీకరించారు. మాసాబ్ ట్యాంక్ లోని ఎఫ్.డీ.సి కార్యాలయంలో ఉదయం వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య పదవీ భాద్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కార్యక్రమానికి హాజరై దిల్ రాజ్‌ను అభినందించారు.మద్రాస్ నుంచి హైదరాబాద్‌కు సిమాపరిశ్రమ తరలిరావడానికి ఆనాటికాంగ్రెస్ పాలకులు ఎంతగానో కృషిచేశారని రాయితీలు ఇచ్చారని ఆయనగుర్తుచేశారు. ఇంకా వచ్చే రోజుల్లో కూడా సినిమా పరిశ్రమకు అన్నివిధాలుగా అండగా ఉంటమని దిల్ రాజ్ పదవి ప్రమాణస్వీకార కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణలో ఫిలిం ఇండస్ట్రీ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తు న్నామని మంత్రి తెలిపారు. తెలుగు చలన చిత్ర పరిశ్ర మకు, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ఇం డస్ట్రీకి చెందిన సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత నివ్వడంలో దిల్ రాజు సేవలు ఎంతగానో ఉపయోగ పడతాయని ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీ కి చెందిన షూటింగ్స్ తెలంగాణ లో మరింత ఎక్కువగా జరిగే విధంగా ప్రయత్నిస్తానని దిల్ రాజ్ పేర్కొన్నారు.

## శ్రీతేజ్‌ను ఆసుపత్రిలో పరామర్శించిన అల్లు అర్జున్ తండ్రి అరవింద్

### సంధ్య థియేటర్ తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడిన శ్రీతేజ్

### రెండు వారాలుగా కిమ్స్‌లో చికిత్స

### అతడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న అల్లు అరవింద్



**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 18 ప్రభాతవార్త:** ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ ఘటనలో తీవ్రంగా గాయపడిన శ్రీతేజ్‌ను సినీ నటుడు అల్లు అర్జున్ తండ్రి, నిర్మాత అల్లు అరవింద్ బుధవారం పరామర్శించారు. సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను పరామర్శించి, కుటుంబ సభ్యులతో మాట్లాడారు. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో గాయపడిన శ్రీతేజ్ రెండు వారాలుగా కిమ్స్ ఆసుపత్రిలోనే చికిత్స పొందుతున్నారు. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిని విషమంగానే ఉందని కిమ్స్ వైద్యులు చైతన్, విష్ణుతేజ్ నిన్న రాత్రి వెల్లడించారు. ఐసీయూలో వెంటిలేటర్‌పై ఉన్నట్లు చెప్పారు. మెదడుకు ఆక్సిజన్ సరిగ్గా అందడం లేదని, బాలుడిని నిరంతరం పర్యవేక్షి స్తున్నట్లు చెప్పారు. ట్యూబ్ ద్వారా ఆహారం అందిస్తు న్నామన్నారు. శ్రీతేజ తల్లి రేవతి మృతి చెందడంపై అల్లు అరవింద్ ఆవేదన వ్యక్తం చేశారు. అదో దురదృష్టకర సంఘటన అని, బాధిత కుటుంబాన్ని పూర్తిగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం తమకు పూర్తి స్థాయిలో సహకారం అందిం చిందన్నారు.

కేసు కోర్టులో ఉన్నందున అల్లు అర్జున్ రాలేకపోయారని, అతడి తరఫున తానే స్వయంగా ఆసుపత్రికి వచ్చినట్లు వెల్లడించారు.

## నేటి నుంచి ఎన్టీఆర్ స్టేడియంలో బుక్‌ఫెయిర్: యాకూబ్

**హైదరాబాద్ (ముషీరాబాద్), డిసెంబరు 18, ప్రభాతవార్త:** ఎన్టీఆర్ స్టేడియంలో ఈనెల 19 నుండి 29 వరకు నిర్వహించబడే 37వ హైదరాబాద్ బుక్‌ఫెయిర్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని బుక్‌ఫెయిర్ అధ్యక్షులు డాక్టర్ యా కూబ్ తెలిపారు. బుధవారం బుక్‌ఫెయిర్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన విలే ఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురువారం సాయంత్రం తెలం గాణ మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్‌లచే బుక్‌ఫెయిర్ ప్రారంభమవుతుందన్నారు. లక్షలాది మంది పుస్తకాభిమానులు సందర్శించే పుస్తక ప్రదర్శనలో తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న 210 మందికి పైగా ప్రచురణ కర్తలు, డిస్ట్రిబ్యూటర్స్ పుస్తకాలను ప్రదర్శించనున్నారని తెలిపారు.

# అసెంబ్లీ మీడియా పాయింట్...

## రేవంత్‌రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌ను ప్రజల గమనిస్తున్నారు: హరీష్‌రావు

ధర్నాల పేరుతో రోడ్లపై సర్కస్ ఫీట్లు చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌ను ప్రజలు గమనిస్తున్నారని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. అదానీ.. ప్రపంచం ముందు భారతదేశం పరువు తీశారని అంటున్న రేవంత్‌రెడ్డి అదానీతో చేతులు కలిపి తెలంగాణ పరువు తీయలేదా.. అని విమర్శించారు. అదానీ అవినీతి గురించి మాట్లాడింది తక్కువ. మీ పోరాటం అదానీ మీద అయితే మొదటి రోజు మమ్మల్ని ఎందుకు అసెంబ్లీ రాకుండా అడ్డుకున్నావు. నిరసన తెలిపే అవకాశం కూడా ఎందుకు ఇవ్వలేదు. మేము అడుగుతున్నా ఎందుకు అసెంబ్లీలో చర్చ పెట్టడం లేదు అని రేవంత్ రెడ్డిని హరీష్‌రావు నిలదీశారు.

### కాంగ్రెస్ ప్రపంచ బ్యాంకు ముందు మోకరిల్లుతుంది : ఎమ్మెల్సీ కవిత

మూసీ ప్రాజెక్టుపై బీఆర్ఎస్ నాయకురాలు,ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆమె మాట్లాడారు. డీపీఆర్‌లు ఉన్నాయని ప్రపంచ బ్యాంకు కు రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలను ఎమ్మెల్సీ కవిత బయటపెట్టారు. 2024 సెప్టెంబరు 19న ప్రపంచ బ్యాంకు రుణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపిందని స్పష్టం చేశారు. ఆ ప్రతిపాదనల్లో డీపీఆర్ ఉందని తేల్చి చెప్పారు. ఇప్పుడు డీపీఆర్‌లు లేవని ప్రజలకు, చట్టసభలకు తప్పుడు సమాచారం ఇవ్వడం కరెక్ట్ కాదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణను, హైదరాబాద్‌ను ప్రపంచ బ్యాంకుకు తాకట్టు పెడుతున్నారని కీలక ఆరోపణలు చేశారు. తెలంగాణను పదేళ్లు పాలించిన కేసీఆర్ ఏనాడూ రుణం కోసం ప్రపంచ బ్యాంకును ఆశ్రయించలేదని గుర్తుచేశారు.

### తప్పు చేసినందుకే కెటిఆర్‌కు జైలు భయం పట్టుకుంది బల్మూరి వెంకట్ -కాంగ్రెస్ ఎమ్మెల్సీ



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తప్పు చేసినం దునే జైలు భయం పట్టుకుందని..అందుకే పదేపదే అరెస్టు చేస్తారా.. జైలుకెలుతా అని కలవరిస్తున్నాడని కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఎద్దేవా చేశారు. ఈమేరకు బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎఎస్ పాలనలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమాలకు పాల్పడితే కేటీఆర్ పైన చట్టపరంగా ప్రజాప్రభుత్వం చర్యలు తీసుకోక తప్పదన్నారు. కేటీఆర్ ఏ తప్పు చేయకపోతే పదే పదే జైలుకు వెళ్తా అని ఎందుకు అంటున్నాడని ప్రశ్నించారు. బీఆర్ఎస్ కు ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి ఉంటే వారు చెప్పే అంశాలపై రాద్ధాంతం మాని అసెంబ్లీ బిజినెస్ ఎజెండా మేరకు ప్రభుత్వం పెట్టిన అంశాలపై చర్చల్లో పాల్గొనాలని బల్మూరి వెంకట్ సూచించారు.

### బి.ఆర్.ఎస్ నాయకుల హడావిడి ప్రజలు గమనిస్తున్నారు : కాంగ్రెస్ ఎమ్మెల్యే మట్ట రాగమయి

బి.ఆర్.ఎస్ నాయకుల హడావిడి ప్రజలు గమనిస్తున్నారుని కాంగ్రెస్ సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టరాగమయి



అన్నారు. ఈమేరకు బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ సజావుగా సాగకుండా ప్రతి రోజూ డ్రామాలు చేస్తున్నారు.

### చట్ట వ్యతిరేక ఒప్పందాలు ఒక్కటికూడా చేసుకోలేదు : ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్

చట్ట వ్యతిరేక ఒప్పందాలు ఒక్కటి కూడా మేము ఆదానీతో చేసుకోలేదని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఈమేరకు బుధవారం అసెంబ్లీ మీడియా పాయింటన వద్ద ఆయన మాట్లాడుతూ

### ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు ఛలో రాజ్ భవన్.

రోడ్డుపై బైఠాయిస్తూ ప్రధాని, అదానీ ఒక్కటి అయినట్టు చెప్పాం మణిపూర్ లో మానవీయ ఘటనలు జరుగుతున్న ప్రధాని సోయి లేకుండా వ్యవహరిస్తున్నారు. స్పందిస్తే బిజెపి నాయకులు స్పందించాలి కానీ, హరీష్ రావుకు ఇబ్బంది ఏంటీ.. దేశ సంపద దోచుకుంటున్న అదానిపై జెపిఎసి వేయడానికి మేము అసెంబ్లీలో పెడతాం మాకు మద్దతు ఇవ్వండి. దేశంలోని పోర్టులున్నీ ఆదానికి అప్పగించారు. పదేళ్ల క్రితం 600 స్థానంలో ఉన్న అదానీ మూడవ స్థానానికి ఎలా ఎదిగారో బీజేపీ నేతలు చెప్పాలి. ఈనాటి హరీష్ రావు వైఖరి చూస్తుంటే బీజేపీ బిఆర్ఎస్ ఒక్కటేఅనట్లు కనిపిస్తుంది. బిఆర్ఎస్‌పార్టీని బీజేపీలో విలీనం చేసుకోండి అని మా సూచన. రోజుకో రీతిలో నిరసన పేరుతో సభ సమయాన్ని వృధా చేస్తున్నారు చక్కటి పాలసీలు మా ప్రభుత్వం తేస్తుంటే బి.ఆర్.ఎస్ వాట్సాప్ యూనివర్సిటీ అబద్ధాలు ప్రచారం చేస్తుందని ఆదిశ్రీనివాస్ పేర్కొన్నారు.

### రేవంత్ రెడ్డి రాజభవన్ ముట్టడి రాజ్యాంగ విరుద్ధం బిజెపి శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

కాంగ్రెస్ పార్టీ పిలుపు ఇస్తే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లీడ్ తీసుకొని కార్యక్రమం చేయాలి కానీ రాజ్యాంగబద్ధ పదవిలో ఉండి ఒక ముఖ్యమంత్రి ఇలా చేయడం ఏంటని ఇది రాజ్యాంగ విరుద్ధమని బిజెపి శాసనసభా పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి విమర్శించారు. ఈమేరకు బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ అదానీ నుండి వంద కోట్లు డొనేషన్, కుదుర్చుకున్న ఒప్పందం ఏమైందని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ మెప్పు కోసమే వంద కోట్లు మళ్ళీ అదానీకి ఇచ్చేశారన్నారు. రాహుల్ గాంధీ ,రేవంత్ రెడ్డికి మధ్య దూరం పెరిగి ముఖ్యమంత్రి పదవిని కాపాడుకోవడానికి ఈ ధర్నా చేస్తున్నారని విమర్శించారు.

తెలంగాణకు ముఖ్యమంత్రి రాహుల్ గాంధీనా లేక రేవంత్ రెడ్డినా అని ప్రశ్నించారు. కేవలం నరేంద్ర మోడీని ఏదో విధంగా విమర్శించడానికి, భారతీయ జనతా పార్టీని బదనాం చేయడానికి ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశ ప్రయోజనాలకు భంగం కలిగించే విధంగా కాంగ్రెస్ పార్టీ చర్యలు ఉన్నాయన్న ఏలేటి.. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టే విధంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తుందన్నారు.

## మరో 25 వేల టన్నుల సోయాబీన్ సేకరణకు కేంద్రం అనుమతి

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** తెలంగాణలో వానాకాలం సీజనులో రైతులు సాగు చేసిన సోయాబీన్‌ను మరింత సేకరించేందుకు కేంద్రం ముందుకొచ్చింది, ఈ మేరకు అదనంగా మరో 25 వేల టన్నుల సోయాబీన్‌ను రాష్ట్రంలో మద్దతు ధరకు సేకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పటికే రాష్ట్రంలో 59 వేల టన్నుల సోయాబీన్‌ను మద్దతు ధరకు కేంద్రం అనుమతినిచ్చింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 84 వేల టన్నుల సోయాబీన్‌ను కేంద్రం మద్దతు ధరలకు సేకరిస్తున్నట్లు అయింది. అయితే ఇంకో 25 వేల టన్నుల సోయాబీన్‌ను అదనంగా సేకరించేలా అనుమతి ఇవ్వాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి నివేదించింది. ఈ సీజనులో సోయాబీన్‌కు మద్దతు ధర 4,892 రూపాయలుగా కేంద్రం నిర్ధారించింది. కాగా ఈ వానాకాలం సీజనులో రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల ఎకరాల్లో సోయా సాగు చేశారు. తద్వారా 2.60 లక్షల టన్నుల సోయా దిగుబడి అవుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ప్రధానంగా ఉమ్మడి నిజామాబాద్, ఉమ్మడి ఆదిలాబాద్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో అత్యధికంగా సోయాను రైతులు సాగు చేశారు.


**ఫారమ్ నం. URC-2**

అధ్యాయం XXIలోని పార్ట్ I క్రింద రిజిస్ట్రేషన్ గురించి ప్రకటన ఇస్తున్న ప్రకటన
[కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 374 (b) మరియు కంపెనీల నియమం 4 (1) (రిజిస్టర్ చేయడానికి అధికారం) రూల్స్, 2014]

1. కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 366లోని సబ్-సెక్షన్ (2) ప్రకారం, తెలంగాణలోని రిజిస్ట్రార్‌కు ఒక దరఖాస్తు చేసుకున్నట్లు దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది. M/s వాల్మార్ ప్రాజెక్ట్స్ LLP కంపెనీల చట్టం 2013లోని XXI అధ్యాయం యొక్క పార్ట్ I క్రింద, షేర్ల ద్వారా లిమిటెడ్ కంపెనీగా నమోదు చేయబడవచ్చు.
2. కంపెనీ యొక్క ప్రధాన వస్తువులు క్రింద ఇవ్వబడ్డాయి:
i) స్టూడెంట్ స్టే ఫెసిలిటీ సెంటర్‌లు, హాస్టల్‌లు, బోర్డింగ్ మరియు లాడ్జింగ్ హౌస్‌లు, హోటళ్లు, రెస్టారెంట్లు, కేఫ్‌లు, రిసార్ట్‌లు, వెకేషన్‌లను కొనుగోలు చేయడం, స్థాపించడం, నిర్వహించడం, నిర్వహించడం, స్వాధీనం చేసుకోవడం, కొనుగోలు చేయడం, లీజుకు ఇవ్వడం, ప్రోత్సహించడం, అభివృద్ధి చేయడం మరియు వ్యాపారాన్ని కొనసాగించడం / హాలిడే రిసార్ట్‌లు, విల్లాలు, లాడ్జింగ్‌లు, స్టాల్స్, సమ్మర్ హౌస్‌లు, క్యాబిన్స్, సత్రాలు, రోడ్ హౌస్‌లు, మోటెల్స్, టావెర్న్‌లు, విశ్రాంతి గృహాలు, అతిథి గృహాలు, తిరోగమనాలు, కాటేజీలు, విశ్రాంతి గదులు, హాలిడే క్యాంపులు, టైమ్ షేర్ రిసార్ట్‌లు, కంట్రీ క్లబ్‌లు, మాస్ హౌసింగ్, రో హౌసింగ్, టూరిస్ట్ బంగ్లాలు, హెల్త్ కేర్ క్లినిక్‌లు, హెల్త్ స్పాలు, హెల్త్ రిజువెనేషన్ హాస్పిటల్‌లు మరియు దేశవ్యాప్తంగా అన్ని వివరణల యొక్క అన్ని ఇతర రకాల వసతి మరియు విదేశాలలో మరియు అన్ని సౌకర్యాలతో సారూప్యమైన లేదా అనుసంధానించబడిన కార్యకలాపాలను కొనసాగించడం మరియు వాటికి అన్ని సేవలను అందించడం, సందర్శకులు, అతిథులు లేదా వినియోగదారుల కోసం పర్యావరణ అనుకూలమైన నిర్మాణం కోసం భూమిని కొనుగోలు చేయడం మరియు అభివృద్ధి చేయడం భవనాలు, సందర్శకులు, కస్టమర్‌లు లేదా అతిథులకు సొంతంగా లేదా కాంట్రాక్ట్ ప్రాతిపదికన కొలనులు, స్పాలు, కాటేజీలు మరియు ఇతర సౌకర్యాలను నిర్మించడానికి భూమిని లీజుకు ఇవ్వడం, సందర్శకులు, కస్టమర్‌లు లేదా అతిథులకు ఏదైనా ఆస్తిని అమర్చడం మరియు సమకూర్చడం గది, సూట్‌లు, కాటేజీలు, చాలెట్‌లు లేదా ఇతరత్రా వాటిని విక్రయించడానికి, వాటిని టైమ్ షేరింగ్ లేదా ప్రాపర్టీ షేరింగ్ ప్రాతిపదికన రోజులు, వారాలు, నెలల వారీగా లీజుకు ఇవ్వడం మరియు ఏదైనా అవిభక్త షేర్లతో లేదా భారతదేశం మరియు భారతదేశం వెలుపల సెలవు మార్పిడి ఆధారంగా లేకుండా (పూర్తిగా అమ్మకం ఆధారంగా).
ii) భూమిని కొనడం మరియు అమ్మడం, లీజుకు తీసుకోవడం మరియు ఇవ్వడం, వాణిజ్య, పారిశ్రామిక లేదా నివాస ప్రయోజనాల కోసం ఉమ్మడి అభివృద్ధి ఒప్పందాలను కుదుర్చుకోవడం లేదా ఇప్పటికే లీజుకు తీసుకున్న, అద్దెకు ఇచ్చిన ఆస్తులను మూడవ పార్టీలకు కొనుగోలు చేయడం వంటి వ్యాపారాన్ని కొనసాగించడం.
iii) హోటల్, ఫైనాన్షియల్ మరియు టెక్నికల్ మేనేజ్‌మెంట్ వంటి వివిధ రంగాలలో సిబ్బందికి శిక్షణ ఇవ్వడం మరియు పాఠశాలలు, కోచింగ్ సెంటర్లు, రీసెర్చ్ సెంటర్లు, హాస్టళ్లు, ఇన్‌స్టిట్యూట్‌లు మరియు ఇతర అనుబంధ విద్యా కార్యకలాపాలను నిర్వహించడం కోసం విద్యా కార్యక్రమాలు మరియు కోర్సులను నిర్వహించడం.
3. ప్రతిపాదిత కంపెనీకి సంబంధించిన ముసాయిదా మెమోరాండం మరియు ఆర్టికల్స్ యొక్క కాపీని ప్లాట్ నెం.6, రోడ్ నెం.1, ఫిల్మ్ నగర్, జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ - 500 030లోని కార్యాలయంలో తనిఖీ చేయవచ్చు.
4. ఈ దరఖాస్తుపై అభ్యంతరం వ్యక్తం చేసే ఎవరైనా తమ అభ్యంతరాన్ని రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, 2వ అంతస్తు, కార్పొరేట్ భవన్, GSI పోస్ట్, నాగోల్, బండ్లగూడ, హైదరాబాద్ - 500 068లో ఉన్న రిజిస్ట్రార్‌కు ఇరవై ఒక్క రోజుల్లోగా తెలియజేయవచ్చని నోటీసు ఇవ్వబడింది. ఈ నోటీసును ప్రచురించిన తేదీ, దాని నమోదిత కార్యాలయంలో కంపెనీకి ఒక కాపీ.

తేదీ 19వ డిసెంబర్, 2024
దరఖాస్తుదారుల పేరు
**వాల్మార్ ప్రాజెక్ట్స్ LLP కోసం**
1. విష్ణువర్ధన్ బాబు మంచు (నియమించిన భాగస్వామి)
2. పోతుగుంట గజేంద్ర (నియమించిన భాగస్వామి)

